# విపశ్యన మాసపత్రిక

VOLUME:10 | NO - 10 | 1 JANUARY, 2017

(సాధకుల ప్రేరణ కొరకు ఉద్దేశించబడిన తెలుగు మాసపత్రిక)

విపశ్యన అంతర్జాతీయ ధ్యాన కేంద్రం, ధమ్మఖెత్త, వనస్థలిపురం, హైదరాబాదు - 70


## "ధర్మవాణి"

మోఘా జాతి చ వణ్ణోచ, శీలమేవ కిరుత్తమమ్,
శీలేన అనుపేతస్స, సుతే నథో న విజ్జతి,
ఖత్తియో చ అధమ్మట్ఠో, వెస్సో చ ధమ్మా నిస్సితో,
తే పరిచజ్జుభోలోకే, ఉప్పజ్జన్తి దుగ్గతిమ్.
(జాతక అథ కథా 362, శీలమిమమ్ సజాతవన్నానా 66-67)

కుల, మతాల తేడాలు నిరర్ధకమైనవి, శీలపాలన అత్యంత విలువైనది.
దుష్కర్మలు చేసే చదువుకున్న వాడు నిష్ప్రయోజకుడు.
క్షత్రియులైనా, వైశ్యులైనా దుష్కర్మలు చేసేవారు,
దేవ,మానవ లోకాలను వదలి అధోలోకాలకు పయనిస్తారు.

# ఉథాన పతనాలు

### (ఇది అక్టోబరు 2012 ఇంగ్లీషు మాసపత్రిక 'విపశ్యన న్యూస్‌లెటర్'లో వచ్చిన దానికి అనువాదము)

## గత సంచిక తరువాయి భాగం

**శరీరం ద్వారా జరిగే దుష్కర్మలు**: ఒక వ్యక్తి ఈ క్రింద చెప్పబడిన మూడు శారీరిక దుష్కర్మలను చేస్తున్నంత కాలం, అతను నిర్మలమైన మనసును పొందలేడు అని బుద్ధుడు చెప్పాడు. ఎందుకంటే శారీరిక దుష్కర్మలు నిష్కల్మష మనసుకు దారి తీయలేవు. 1. ప్రాణులకు అపకారము చేస్తున్నా, వాటిపట్ల క్రూరముగా ప్రవర్తించినా, వాటిని చంపుతున్నా, దురాశతో రక్తపిపాసిగా ఉన్నా;2. ఇతరుల వస్తువులను దొంగిలిస్తున్నా, 3. స్త్రీలతో లైంగిక దురాచారములకు పాల్పడినా-వారు తల్లి, తండ్రి లేక ఎవరి తరపు బంధువులైన సరే, వివాహితురాలైనా లేక వృత్తిరీత్యా నర్తకి అయినా సరే ఇవన్నీ భౌతిక అపరిశుద్ధ కర్మలు.

**వాణి ద్వారా జరిగే దుష్కర్మలు** : అలాగే నోటితో (వాక్కుతో) చేసే నాలుగు అపరిశుద్ధ కర్మలు ఉన్నాయి. 1. అబద్దములు చెప్పటము. ఒక సభలో కానీ, ఒక సమితి/పరిషత్తులో గానీ, ఇరుగుపొరుగు ప్రదేశాలలో గానీ, ఒక గ్రామ న్యాయాలయములో గానీ, ప్రభుత్వ న్యాయస్థానములో గానీ నిజము చెప్పి, ఉన్నది ఉన్నట్లుగా విశదీకరించి సాక్ష్యము చెప్పమన్నప్పుడు తెలియని విషయమును తెలిసినట్లుగాను, తెలిసిన విషయమును తెలియనట్లుగాను, చూడని దాన్ని చూసినట్లుగాను, చూసిన దాన్ని చూడనట్లుగాను చెప్పుట. అతను తనకు గానీ, ఇతరులకు గానీ చెందిన వస్తువుల కొరకు అబద్ధములాడుచుండుట. 2. చాడీలు, పితూరీలు చెప్పుట. 3. కఠినమైన మాటలు మాట్లాడుట. 4. వ్యర్థపు మాటలు పలుకుట. ఇవన్నీ కూడా వాక్కుకు సంబంధించని దుష్కర్మలు.

**మనసు ద్వారా జరిగే దుష్కరులు** : అదే విధముగా మనసుకు సంబంధించిన మూడు దుష్కర్మలు (అపరిశుద్ధమైన పనులు) ఉన్నాయి. 1. మనసులో దురాశ కలిగి ఉండటము. ఇతరుల ఆస్తిని, ధనాన్ని కాజెయ్యాలని కోరుకోవటము. వాటిని తన సొంతం చేసుకొనటానికి పథకాలు పన్నటం. 2. ద్వేషభావాలతో మనసు నిండి ఉండటం. దుర్మార్గపు ఉద్దేశ్యాలు కలిగి ఉండటం. ఇతరులు నిర్బంధించబడాలని, నాశనమై పోవాలని, చంపబడాలని, తుడిచిపెట్టుకు పోవాలనే ద్వేషపూరిత ఆలోచనలు కలిగి ఉండటం. 3. మూఢ నమ్మకాలు, అపోహలు కలిగి ఉండటం. సత్యాన్ని గ్రహించక పోవటం. దానధర్మాల వలన ఏ ఫలితమూ ఉండదని, ఎవరికీ ఏమీ సమర్పించనక్కరలేదనీ, సత్కర్మలైనా, దుష్కర్మలైనా వాటి ఫలితాలు ఏమీ ఉండవని, మానవ ప్రపంచముగానీ లేక దైవలోకాలు గానీ ఏమీ లేవనే అపోహలో ఉడటం, తల్లి, తండ్రి ఎవరూ లేరని, తన జన్మకు తనే కారకుడని నమ్మలేక పోవటము. సన్యాసి లేక బ్రాహ్మణుడు ఎవరూ లేరని, అసలు సరైన జ్ఞానమనేదే లేదని, సరైన మార్గమును ఆచరించేవారు ఎవరూ లేరనే అపోహలో ఉండటం. దేవలోకానికి తాము ప్రయాణించి, సత్య దర్శనం చేశామనే మిథ్యా నమ్మకములో ఉండటం.

ఇవన్నీ కూడా మనో మాలిన్యాలు, మనో క్లేశాలు. కానీ వాస్తవము ఏమిటంటే-ఎవరైతే దుష్కర్మలకు దూరంగా ఉండి, సత్కర్మలనాచరిస్తారో, వారే నిజమైన శుద్ధతను, పవిత్రతను అనుభములోనికి తెచ్చుకొనగలుగుతారు. అప్పుడే ఉన్నత స్థితులను చేరగలిగే సామర్థ్యాన్ని పొందగలుగుతారు. అలాంటి వారే ఉన్నతి చెంది, వృద్ధి చెందుతారు. అలాంటి వారికి పతనమే ఉండదు.

అలాంటి అంధవిశ్వాసాలు చాలా ఉండేవి. కొంత మంది ఇలా అనుకునేవారు-"నేను చేసిన కర్మల ప్రకారము, నేను భవిష్యత్తులో కుక్క జన్మ ఎత్త వలసి ఉంటుంది, కాబట్టి ఆ కుక్క జన్మ యొక్క దురవస్థ జీవితాన్ని ఇప్పుడే జీవిస్తాను". కాబట్టి కుక్క జీవితాన్ని అనుకరించి, కుక్కలాగానే జీవించేవారు. వారు నేలమీద పడవేసిన అన్నము తింటూ, నగ్నముగా ఉంటూ, కుక్కలాగ ముడుచుకు కూర్చుంటూ, కుక్కలాగానే నిద్రపోయే వారు. అలా కుక్క బతుకు బ్రతికేవారు.

ఇంకొంతమంది ఇలా అనుకునే వారు-"భవిష్యత్తులో (రాబోయే



This document was created using SOLID CONVERTER PDF To remove this message, purchase the product at www.SolidDocuments.com

జన్మలో) నేను ఒక జంతువులాగ జీవించాల్సి ఉంటుంది. ఈ జన్మలో దుర్గత జీవితాన్ని తట్టుకోగలిగే శక్తి నాకుంది. కాబట్టి ఈ జన్మలోనే ఆవులాగ ఎందుకు జీవించగూడదు? నేను ఈ జన్మలోనే గనుక అలాచేస్తే, మరణానంతరము అలాంటి దుర్భర జీవితాన్ని గడిపే బాధ తప్పుతుంది. ఈ విధముగా నేను అధోలోకాలకు వెళ్లనక్కరలేకుండా, ఊర్ధ్వలోకాలకే వెళతాను".

ఇలా ఆలోచిస్తూ వాళ్లు దైనందిన జీవితములో ఆవులాగ జీవించేవారు. అలా అనేక బాధలను అనుభవించేవారు, పాట్లుపడేవారు. ఎంతటి వికృత, పిచ్చి ఆలోచనలు ఇవి? ఈ జన్మలో పడే బాధలకంటే ఎక్కువ బాధలు రాబోవు జన్మలలో పడవలసి ఉంటుందని వారికి అర్థమే కాదు.

"అలాంటి పద్ధతులు అధోగతి జన్మలకు మాత్రమే దారితీస్తాయని" వారి భవిష్యత్తును గమనించి బుద్ధుడు చెప్పాడు. నిజానికి కుక్కలాగానో, ఆవులాగానో భవిష్యత్తులో జన్మించి వారు ఎక్కువ బాధలు, కష్టాలు అనుభవించ వలసి ఉంటుంది.

దుఃఖముతో గూడిన అధోగతి జన్మలు ఇప్పుడు జీవించటం వలన, భవిష్యత్తులో ఊర్ధ్వలోకాలు లేక ఉదాత్త జన్మలు పొందగలరని అనుకోవటము పూర్తిగా వెర్రి తనము, తప్పుడు భావన. బుద్ధుడు చెప్పిన వివరణ విని అర్థము చేసుకున్న తర్వాత, అలాంటి వారు ఈ జన్మ ఇప్పటి వరకు వృథా అయిందని, భవిష్యత్తులో ఎలాగూ అధోగతి తప్పదని" లబోదిబోమని వారు సరియైన ధర్మము నేర్పించమని బుద్ధుడిని కోరేవారు. బుద్ధుడు ఇలా వివరించాడు.

"నేను ఈ నాలుగు సత్యాలను స్వానుభవంతో తెలుసుకున్నాను. 1) ఈ జన్మలో ఒక కర్మ గనుక అకుశలమైనదైతే (చెడ్డది లేక క్షేమము కలిగించనిది అయితే), దాని ఫలితము కూడా అకుశలమైనదే అవుతుంది. 2) ఒక కర్మ గనుక కుశలమైనదైతే, దాని ఫలితం కూడా కుశలమైనదే అవుతుంది. 3) ఒక కర్మ గనుక కొంత కుశలము, కొంత అకుశలము అయితే, ఫలితాలు కూడా అలాగే మిశ్రమంగా ఉంటాయి. 4) ఒక కర్మ గనుక కుశలము లేక అకుశలము కానప్పుడు అంటే రెండూ కాకుండా ఉన్నట్లయితే-దాని ఫలితము కూడా కుశలము లేక అకుశలము కాకుండా ఉంటుంది. ఈ నాలుగవ రకమైన కర్మమాత్రమే కర్మలను, వాటి ఫలితాలను తొలగిస్తుంది".

అయితే అకుశల ఫలితాల్ని కలిగించే అకుశల కర్మలు ఏవి? మనోవాక్కాయ కర్మల ద్వారా ఎవరైతే ఇతరులను బాధిస్తారో, వాళ్లు మరణానంతరము దుఃఖపూరిత లోకాలలో జన్మించి, ఎర్రగా కాలే ఇనుపచువ్వలు వగైరాలతో బాధ అనుభవిస్తారు. అలాంటి నరక యాతనలు పడితీరవలసినదే.

అలాగే మనో వాక్కాయ కర్మలతో కుశల కర్మలు చేసేవారు, ఇతరులకు ఆనందము కలిగించే పనులు చేసేవారు, ఇతరుల క్షేమము గురించిన ఆలోచనలతో నిండి ఉండేవారు, ద్వేషము లేకుండా సాంత్వన వచనములు పలికేవారు, ఈ జన్మలో సుఖసంతోషాలు పొందుతారు. మరణానంతరము ద్వేషమే ఉండని ఉన్నత లోకాలలో జన్మించి సుఖశాంతుల సంవేదనలు పొందుతారు.

అలాగే ద్వేషరహిత, ద్వేషపూరిత మిశ్రమ కర్మలు చేసేవారు, ఈ జన్మలోను, మరు జన్మలోను మిశ్రమ సంవేదనలు పొందుతారు. అలాగే కుశలము, అకుశలము కాని కర్మలు చేసేవారు, వాటి ఫలితాల నుండి విముక్తి చెందుతారు. వారికి మరు జన్మలేదు.

బుద్ధునిచే చక్కగా వివరించబడిన ఈ ధర్మము కారణముగా తమ మిథ్యా విశ్వాసముల ఆధారముగా ఏర్పడిన నిర్ణయాలను వదలి, ధర్మమార్గములో నడవటానికి ఎంతగానో ఉపయోగపడింది. ఈ ధర్మమార్గమును అభ్యసించటము వలన, వారు పూర్తిగా దుఃఖ విముక్తులయ్యారు.

సాధకులారా! రండి మనము కూడా మిథ్యానమ్మకములను, వ్యర్థపు కర్మకాండలను వదలిపెట్టి, నిజమైన ధర్మ జీవితము గడుపుదాం. ఆనందాన్ని, క్షేమాన్ని పొందుదాం.

**-కళ్యాణమిత్ర శ్రీ సత్యనారాయణ గోయంకా.**

## ధర్మం వ్యాపించు గాక!

**(మయన్మార్‌లోని యాంగూన్ యాత్ర సందర్భంగా ది.22 డిసెంబరు, 2012 నాడు గోయంకాగారు ఇచ్చిన బహిరంగ ఉపన్యాసం ఆధారంగా క్రింది విషయము క్రోడీకరించబడినది. ఇది ప్రచురణకు అనుకూలంగా సంక్షిప్తంగా చేయబడినది. జనవరి, 2013 మాసపు ఆంగ్ల పత్రిక విపశ్యన న్యూస్ లెటర్‌లో ప్రచురితమైన దానికి అనువాదము.)**

నాకు ధర్మాన్ని వ్యాప్తి చేయటమే జీవితం యొక్క ప్రధాన లక్ష్యం. ధర్మం వ్యాపిస్తుంది. ఇప్పటికే ప్రపంచ వ్యాప్తంగా 160కి పైగా విపశ్యన ధ్యాన కేంద్రాలు ఉన్నాయి. వెయ్యికి పైగా సహాయక ఆచార్యులు ఉన్నారు.

"ఎంతో మందిని ఆకర్షిస్తూ, ఇంత వేగంగా విపశ్యన ఎలా వ్యాపిస్తుందని?" తరుచు నన్ను అడుగుతుంటారు.

దానికి ఒక కారణం, మేము ఇక్కడ ఏ మతాన్ని బోధించము. బుద్ధుడు ఎప్పుడూ, ఏ మతాన్ని బోధించ లేదు. వారు ధర్మాన్ని బోధించారు. మేము కూడా ధర్మాన్నే బోధిస్తాము. ఇది అందరికీ మంచిదని, సార్వజనీనమని ప్రజలు తెలుసుకుంటున్నారు. అందుకనే అన్ని మతాల అనుచరులు, వారి నాయకులు, చాలా మంది విపశ్యన శిబిరాలలో చేరి ఇది వారికి చాలా ఉపయోగకరంగా ఉందని తెలుసుకుంటున్నారు.

మరో కారణం ఇది పూర్తిగా ఉచితంగా నేర్పబడుతుంది. ధర్మాన్ని బోధించటానికి మేము ఎప్పుడూ ఏ విధమైన ఛార్జీలు వసూలు చేయము. ధర్మాన్ని బోధించటానికి బుద్ధుడు ఎప్పుడూ ఏ రుసుము తీసుకోలేదు. ఈ సాంప్రదాయంలో ధర్మాన్ని బోధించటానికి ఎప్పుడూ, ఏ విధమైన ఛార్జీలు తీసుకోరు. విపశ్యనను నేర్చుకోవటానికి ఇక్కడికి వచ్చే వారందరికీ భోజన, వసతి సౌకర్యాలతో సహా అన్నీ పూర్తిగా ఉచితంగా అందించ బడతాయి. ఈ శిబిరాలలో లాభాన్వితులైన సాధకులు



This document was created using SOLID CONVERTER PDF
To remove this message, purchase the product at www.SolidDocuments.com

భవిష్యత్‌లో మరికొంత మందికి మేలు జరగాలనే సదుద్దేశ్యంతో సహజంగానే స్వచ్ఛందంగా సహకారాన్ని అందించటానికి ముందుకు వస్తారు. ఈ విధంగా విపశ్యన వ్యాప్తి చెందుతుంది.

మరో కారణం, ఇక్కడ మత మార్పిడి అనేది ఉండదు. మిమ్ములను మీరు ఎలాగైనా పిలుచుకోవచ్చు హిందూ, ముస్లిమ్, క్రిష్టియన్, బౌద్ధులు, సిక్, పార్శి ఏదైనా కావచ్చు. దానివల్ల ఏ విధమైన తేడా ఉండదు. మీరు విపశ్యనను అభ్యాసం చేస్తున్నారంటే ధర్మాన్ని అభ్యాసం చేస్తున్నారు. ధర్మానికి, మతపరమైన కర్మకాండలతో గాని, మూఢనమ్మకాలు-అంధ విశ్వాసాలతో గానీ, తెగలు-శాఖలతో గానీ ఏ విధమైన సంబంధం లేదు.

అది ప్రజలను శిబిరంలో చేరటానికి ఉత్సాహ పరుస్తుంది. వారు అభ్యాసం చేస్తే, తక్షణమే వారికి లాభం కలుగుతుంది. వారు ఫలితాలను పొందగలుగుతారు.

ఈ పద్ధతి అంతా అప్పటికప్పుడే ఫలితాలనిచ్చేదిగా ఉంటుంది. వ్యాపార ధోరణిగా ఉండదు. సార్వజనీనమైన పద్ధతి. అందరికీ ఆమోదయోగ్యంగా ఉంటుంది. ఎవరైనా ఎప్పుడైనా దీనినుండి లాభాన్వితులు కావచ్చును. ఈ విధంగా ఇది ప్రపంచమంతటా వ్యాప్తిచెందుతుంది.

ధర్మభూమి అయిన మయన్మార్‌లో జన్మించినందుకు నాకు చాలా సంతోషంగా ఉంది. ఏ పాస్‌పోర్ట్ ఉన్నది అనేది నాకు ముఖ్యం కాదు. అత్యంత ప్రాధానమైనది, నేను ఈ దేశపు పుత్రుడను. సయాజీ ఉబాఖిన్ గారి శిష్యరికంలో ఇక్కడే నాకు పునర్జన్మ కలిగింది. నేనేమిటో తెలియచేసి నన్ను అన్ని రకాలుగా తీర్చి దిద్దిన జన్మ. అదియే అసలైన జన్మ.

అత్యంత విలువైన ధర్మాన్ని ఇక్కడే నేను పొందాను. ఇది భారత దేశంలోనే ఉదయించింది. అక్కడ లుప్తమైపోయింది. కానీ పొరుగు దేశమైన మయన్మార్, ధర్మాన్ని దాని శుద్ధ రూపంలో కాపాడుతూ వచ్చింది అందువలన ప్రపంచానికి ఇది మయన్మార్ ఇచ్చిన కానుక. శతాబ్దాల తరబడి ధర్మాన్ని పరిశుద్ధంగా ఉంచినందుకు మయన్మార్‌కు కూడా కృతజ్ఞులై ఉండవలయునని నేను నా సాధకులకు చెపుతుంటాను.

విపశ్యనను మయన్మార్ బయటకు పంపినందులకు సయాజీ ఉ బాఖిన్ గారికి ఎల్లప్పుడూ కృతజ్ఞులమై ఉండాలని చెపుతాను. దీని వలన ప్రపంచ వ్యాప్తంగా ఎంతో మంది నేర్చుకుంటున్నారు.

విపశ్యన ఏమిటి? నైతిక జీవనం జీవించటమే విపశ్యన. ఏ మతం దీనిని నిరోధిస్తుంది? నైతిక విలువలతో జీవనం సాగించాలంటే దృఢమైన మనస్సు కావాలి. ఏ మతం దీన్ని కాదంటుంది? మనసు నిర్మలంగా ఉండాలి. అందువలన శీల, సమాధి, ప్రజ్ఞ-నీతి, ఏకాగ్రత, మనో నిర్మలత. వీటిని ఎవరు తిరస్కరించగలరు. ప్రతి ఒక్కరూ అంగీకరించ దగినవి. పాటించదగినవి.

నా మొదటి శిబిరం తరువాత నేను నా మైగ్రేన్ (తీవ్రమైన తలనొప్పి వ్యాధి) నుండి విముక్తుడనైనానని, మార్ఫియానుండి బయట పడగలిగానని నేను తరుచు చెపుతుంటాను. కానీ నా స్వానుభవంతో చూస్తే అదేమంత గొప్ప లాభం కాదు. నా మనసు నిర్మలంగా ప్రశాంతంగా మారింది. నేను మునుపటి కన్నా ఎక్కువ శాంతి-సామరస్యాలతో జీవించ గలుగుతున్నాను. నా వ్యాధి తొలగిపోవటం వీటి పర్యవసానంగా సహజంగా జరిగింది. భౌతిక రోగాలను నయం చేయటం విపశ్య యొక్క లక్ష్యం కాదు. అది మనసులో కలిగే మార్పుల వలన సహజంగా జరుగుతుంటుంది.

విపశ్యన మానసిక స్థాయిలో మిమ్ములను ఆరోగ్యవంతులుగా చేస్తుంది. మనసు నిర్మలంగా ప్రశాంతంగా ఉంటుంది. సామరస్యంతో అర్థవంతమైన జీవితం జీవించగలుగుతావు. కుటుంబ సభ్యులతో, ఇతరులతో చక్కని సంబంధాలు కలిగి ఉంటావు. విపశ్యన ఒక జీవన విధానము. శాంతియుతంగా సామరస్యంతో ఎలా జీవించాలో నేర్పుతుంది.

ధర్మము వ్యాపించు గాక! నా దేశ ప్రజలైన మయన్మార్ వాసులు ధర్మము యొక్క శ్రేష్టమైన ఫలితాలను పొందుదురుగాక! ప్రపంచ వాసులందరూ ధర్మము యొక్క శ్రేష్టమైన ఫలితాలను పొందుదురుగాక!

తమకు మేలు చేస్తూ, తమ చుట్టూ ఉన్న వారికి మేలు కలిగించేది, సంతోషంగా సామరస్యంతో జీవించేటట్లు చేసే విపశ్యన వలన అనేక మందికి మేలు కలుగు గాక!

**॥ భవతు సబ్బ మంగళం ॥**

## బుద్ధుని మార్గంలో కుల మతాల వివక్షకు తావులేదు

**(మార్చి 2013 ఇంగ్లీషు మాసపత్రిక 'విపశ్యన న్యూస్ లెటర్'లో ప్రచురితమైన శ్రీ కళ్యాణమిత్ర సత్యన్నారాయణ గోయంకాగారి వ్యాసానికి తెలుగు అనువాదము.)**

బుద్ధునికి పూర్వం నుండే శతాబ్దాల తరబడి కుల మతాల వివక్షలు దేశంలో విస్తరించి ఉన్నాయి. తక్కువ కులములో జన్మించిన వాడిని లేదా తక్కువగా భావించే పనులు చేసేవాడిని అధముడుగా పరిగణించేవారు. వృత్తులు, ఉద్యోగాలు, కులాలు రకరకాల ఎక్కువ తక్కువలతో ఉన్నతమైనవిగా న్యూనతమైనవిగా భావింపబడే వర్ణాలతో ఉండేవి.

1. శూద్రులు - తక్కువ కులంలో జన్మించినవారు.
2. చండాల - శవాలను దహనం చేసేవారు.
3. భంగి - చిమ్మటం, కడగటం మొదలగు పనులు చేసేవారు.
4. చమార్ - చెప్పులు కుట్టేవారు, చర్మాలతో వస్తువులను చేసేవారు.

ఈ విధమైన పనులు చేసేవారిని తక్కువ కులాలుగా భావించేవారు.

1. బ్రాహ్మణులను 2. క్షత్రియులను 3. వైశ్యులను ఉన్నత కులాలుగా భావించేవారు.

అదే విధంగా బ్రాహ్మణులలో కూడా వారి వారి గోత్రాలనుబట్టి



This document was created using SOLID CONVERTER PDF
To remove this message, purchase the product at www.SolidDocuments.com

ఎక్కువ, తక్కువలుగా భావించేవారు.

1. కోసియా గోత్రం 2. భారద్వాజ గోత్రాల వారిని తక్కువ జాతి తెగగా భావించేవారు.

1. గౌతమ గోత్రం 2. మొగ్గల్లాయన గోత్రం 3. కచ్చాన (కాత్యాయన) గోత్రం 4. వసిష్ఠ గోత్రాల వారిని ఎక్కువ జాతి తెగగా భావించేవారు. చేతి పనుల, కళల నైపుణ్యాలను కూడా ఉన్నతమైనవి, న్యూనతమైనవిగా విభజించారు.

1. రాత నైపుణ్యాలను 2. ముద్రించే నైపుణ్యాలను 3. వ్యాపారలావాదేవీల పుస్తకాలను నిర్వహించటం లాంటివి ఉన్నతమైన పనులుగా భావించేవారు.

1. వెదురు బొంగులతో చాటలు, బుట్టలు మొదలగు వస్తువులను చేయుట (మేదర వాళ్ళు) 2. మట్టితో పాత్రలు, కుండలు లాంటివి చేయుట (కుమ్మరి వారు) 3. జంతువుల చర్మాలతో చెప్పులు మొదలగునవి చేయుట (మాదిగ వారు) 4. క్షౌరం చేయుట(మంగలి వారు) మొదలగు పనులను న్యూనతమైనవిగా భావించేవారు.

క్రింది పనులను అత్యంత తక్కువగా భావించేవారు.

1. మనుషుల మల మూత్రాలను ఎత్తి వేయుట (పాకీ వారు).
2. చెత్త చదారాలను శుభ్ర పరుచుట మొదలైనవి.

క్రింది వృత్తులను ఉత్తమమైనవిగా భావించేవారు.

1. వ్యవసాయము 2. వ్యాపారము 3. పశుపాలన

క్రింద ఉదహరించిన అయిదు కులాలను, వారు చేసే పనులను అత్యంత న్యూనతమైనవిగా భావించే వారని పాలి గ్రంధాలలో ఉదహరించారు.

1. చండాల కుల – శ్మశాన వాటికలో శవాలను కాల్చేవారు.
2. నేసాద కుల – జంతువులను, పక్షులను వేటాడేవారు.
3. వెనకుల – మరుగు దొడ్లను శుభ్రపరిచేవారు.
4. రథకారకుల – చనిపోయిన జంతువుల చర్మాలతో వస్తువులను తయారు చేసేవారు.
5. పుక్కుస కుల – చెత్త చదారాలను శుభ్రపరిచేవారు.

**(తరువాయి భాగం వచ్చే నెల సంచికలో)**

## పిల్లల కోర్సుల కొత్త నియామక సి.సి.టీలు:

**1. జి. సత్యనారాయణ**
**2. పి. తిరుమల రెడ్డి**
**3. ఆర్. మహిపాల్ రెడ్డి**
**4. జె.శ్రీశైలం.**
**5. జె. బాబు**
**6. ఎ. శ్రీశైలం.**
**1. కోవెలమూడి మాధవి**
**2. పి. పుష్పలత(యాచారం)**
**3. పి. సునీత(యాచారం)**
**4. ఎర్రా సునీత(గుంటూరు)**
**5. డాక్టర్ సోనాల్**

**పిల్లల కోర్సుల ప్రాంతీయ కో–ఆర్డినేటర్**
**శ్రీమతి కోవెలమూడి వాణి**

**70 నిమిషముల ఆనాపాన కో–ఆర్డినేటర్**
**కోవెలమూడి మాధవి.**

**॥ భవతు సబ్బ మంగళం॥**

**రెండు సంవత్సరాలకు చందా రూ 100/–** **విపశ్యన తెలుగు మాసపత్రిక** **జీవిత చందా రూ. 500/–**
**ప్రచురణ తేది: ప్రతినెల 30/31** **పోస్టింగ్ తేది: ప్రతి నెల 1/2** **వెల: రూ 5/–**
**విపశ్యన అంతర్జాతీయ ధ్యానకేంద్రం, నాగార్జున సాగర్ రోడ్, వనస్థలిపురం, హైదరాబాదు – 500 070. ఫోన్ : 24240290 (ధ్యానకేంద్రం)**
**ఆఫీసు పని చేయు వేళలు : ఉదయం 9గం॥ల నుండి సాయంత్రం 5 గం॥ల వరకు**

Postal Reg. HSE 864/2016-2018 RNI Reg. No. APTEL/2006/17745

**PRINTED MATTER**

If Undelivered please return to :
**VIPASSANA INTERNATIONAL MEDITATION CENTRE,**
12/6KM, Nagarjuna Sagar Road, Sahebnagar, Vanasthalipuram,
HYDERABAD - 500 070.
Website : www.vri.dhamma.org
E-mail : info@khetta.dhamma.org

Published for Vipassana International Meditation Centre, 12/6KM, Nagarjuna Sagar Road, Sahebnagar, Vanasthalipuram, Hyd.(A.P)-70 Ph: 040-24240290, Published by Smt. Sabrina Katakam. Editor : Sri G.V.Subrahmanyam., Printed at Sai Likhita Printers, #6-2-959, Dakshin Bharat Hindi Prachar Sabha Complex, Khairatabad, Hyd. Ph : 2332579.

This document was created using SOLID CONVERTER PDF To remove this message, purchase the product at www.SolidDocuments.com